GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

బుధవారం , జులై 23, 2025 పేజీలు 3

## పల్లెరవాణా కోసం బీటీ , సీసీ రోడ్ల నిర్మాణం

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**టి మీడియా, జూలై 22,దమ్మపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అడుగులు వేస్తున్న శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం రోజు దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీంద్రరెడ్డి,ఎంపీఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ ఆధునీకరణ ప్రణాళికలు

- యూనిట్ తనిఖీ చేసిన మంత్రి తుమ్మల
- పాడి పంటలను ప్రోత్సహించేందుకు చర్యలు



**టి మీడియా, జూలై 22,ఖమ్మంబ్యూరో:** పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రితుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూలి పాడి, పంట ఉన్న గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. .అనంతరం మంత్రి కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డిఓ నర్సింహరావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అతిక్రమిస్తే లైసెన్స్ కాన్సల్


- మోతాదుకి మించి యూరియా వెయ్యటం నష్టమే.
- స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేయాలి: డి ఏ ఓ పుల్లయ్య

**టీ మీడియా జూలై 22 కొణిజర్ల** :కొణిజర్ల మండలం లో రైతులకు యూరియా అందుబాటులో వుంది అని. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని డీఈవో పుల్లయ్య తెలిపారు. మంగళవారం డీఈవో పుల్లయ్య మరియు ఏ ఓ బాలాజీ మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనికి చేసేరు. ఈ సందర్భంగా డీఈవో పుల్లయ్య మాట్లాడుతూ రైతులు ఎవరు ఆదర్య పడవద్దు అని . రైతులు వారికీ కావలిసిన యూరియా మాత్రమే తీసుకొని వెళ్ళాలి అని సూచించారు.యూరియా కొరత వస్తది అని పంట కాలానికి మొత్తం ఒకసారే తీసుకొని వెళ్ళాలి అని కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు అని. మనకు కేద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే యూరియా నెల వారి కోటాలో మాత్రమే పంపిస్తారు రైతులు కూడా ఇప్పుడు వున్న అవసరాలకు మాత్రమే తీసుకొని వెళ్తే నే . మిగిలిన రైతులకు అందరికి సరి పోతుంది తెలిపేరు.డీలర్స్ కూడా వారి షాప్ లో స్టాక్ ఎంత వున్నది అన్నది బయట బోర్డు మీద రాసి ఉండాలి అని అన్నారు.ప్రతి రైతుకు భూమి ఎంత వున్న 4 బ్యాగ్ లు కంటే ఎక్కువ ఇవ్వొద్దు అని అన్నారు.ఆధార్ కార్డు లేకుండా యూరియా ఎవ్వరికీ ఎవ్వవద్దు అని డీలర్లను ఆదేశించారు.బయట మండలం రైతులు వస్తే ఇవ్వవద్దు ప్రతి మండలం లో యూరియా వుంది, వాళ్ళు యూరియా నీ వ్యవసాయేతర అవసరాలకు వాడే అవకాశం వుంది అంటే నకిలీ పాలు, చేపల చెరువులలో క్వారీ బాంబు ల తయారీలో యూరియా వాడే అవకాశం వుంది డీలర్స్ ఎవ్వరు రైతులకు ఇతర ఎరువులు బలవంతంగా లింక్స్ పెట్టవద్దు, రైతులు ఎవరు అయినా పిర్యాదు చేస్తే ఎరువుల చట్ట ప్రకారం వారి మీద చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని తెలిపేరు.రైతులు కూడా యూరియా వాడకం వలన అవగాహన కలిగి ఉండాలి మోతాదుకి మించి యూరియా వెయ్యటం వలన ఉపయోగం కంటే నష్టం ఎక్కువ ఉంటుంది అని అన్నారు .భూమి సారం పోతుంది, భూమి భౌతిక స్థితి మారుతుంది, చీడ పీడలు బాగా పెరిగి పెట్టుబడి పెరిగే దిగుబడులు తగ్గుతాయి, భూమిలో క్షార గుణం పెరుగుతుంది అందుకని తక్కువ రేటు వుంది అని ఎక్కువ యూరియా వేయుటం వలన నష్టం అన్నది రైతు సోదరులు గ్రహించాలి అని సూచించారు.



## వైన్స్‌లో నకిలీ మద్యం విక్రయాలు ?

**టి మీడియా, జూలై 22,కోదాడ :** కోదాడ పట్టణ పరిధిలోని ఓ మద్యం దుకాణంలో ఎక్సైజ్ పోలీసులు మంగళవారం నకిలీ మద్యాన్నిపట్టుకున్నారు. మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో కల్తీ మద్యం తయారు చేస్తూ పరిసర ప్రాంతాలతోప ఆటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విక్రయిస్తున్న ముఠాను సోమవారం పట్టుకున్నారు. ఈ పరిణామం నేపథ్యంలో కోదాడ ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమై మంగళవారం పలు మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సూర్యాపేట రోడ్‌లోని ఓ మద్యం దుకాణంలో అనుమానంతో మద్యం సీసాలను స్టేషన్‌కు తరలించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**టి మీడియా, జూలై 22,టేకులపల్లి :** మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు,

మిగతా 3లో

# బీఎస్పీ మండల అధ్యక్షులు ఇస్లావత్ నవీన్



**టీ మీడియా, జులై 22, పాలేరు ప్రతినిధి** :తిరుమలాయపాలెం మండలం కేంద్రం లో పాలేరు నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు ఎన్న బోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం కు జిల్లా కార్యదర్శి మట్టే నాగేశ్వరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం లో బహుజన మహాపురుషులైన మహాత్మా జ్యోతిరావు పూలే,చత్రపతి సాహు జి మహారాజ్, నారాయణ గురు,పెరియర్, బాబాసాహెబ్ అంబేద్కర్సిద్ధాంతాలను బోధించి, కాన్షిరాం పని విధానం తో బహేన్ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజల్లోకి వెళ్లి పార్టీనిబలపరచాలని కోరారు .అనంతరం, అసెంబ్లీ అధ్యక్షులు ఎన్న బోయిన రమేష్ యాదవ్. బచ్చోడు తండా, గ్రామ పంచాయితీ కి,చెందిన,ఇస్లావత్ నవీన్ ను. మండల పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, ఉపాధ్యక్షులు చరణ్,మండల నాయకులు, పల్లెల రాజేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళల కోటీశ్వర్లు లక్ష్యం.

### -ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**టి మీడియా, జూలై 22,కొత్తగూడెం:**మంగళవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రధానంగా మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందన్నారు. మహిళలను మహారాణులుగా గౌరవిస్తూ, వారికి ఆర్థికంగా స్వావలంబన కల్పించేలా అనేక మార్గాల్లో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉండి ముందుకు నడిపిస్తోందన్నారు. ఇదే క్రమంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద , రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాలలు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల తయారీ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ, వారికి ఉపాధి కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలొ సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, మాజీ డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్, చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ లు, మహిళా సంఘాలు సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -తహసీల్దార్ సునీతా ఎలిజబెత్

**టీ మీడియా, జులై 22, ముదిగొండ** :మండల వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ సూచించారు. యడవల్లి లక్ష్మీపురం నుంచి ముదిగొండ వెళ్ళే మార్గం మధ్యలో పొలాల నుంచి ఊట వాగు వచ్చి రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవరైనా అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. వారి వెంట జూనియర్ అసిస్టెంట్లు అబ్బాస్, కర్నా ఉన్నారు.

# చేతిపంపు ప్రారంబించిన ఏనోస్ కుమార్



**టీ మీడియా ,జూలై 22, కొణిజర్ల** :మండలంలోని పెద్ద రామాపురం,పల్లిపాడుగ్రామాల్లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చేతిపంపులను మంగళవారం సిడిఏ కార్యదర్శి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏ నోస్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు1,75,లక్షల రూపాయల వ్యయంతో ఉచిత చేతిపంపులు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలోని మంచి త్రాగునీరు అందించాలని లక్ష్యంతో ఉచిత చేతిపంపు బోర్లను ప్రారంభించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయడంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 1,75,000 విలువ గల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామాల్లో చేతిపంపులను ఏర్పాటు చేయగా గ్రామస్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూలతో సాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్ కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తేళ్ల ఎబినేజర్ ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి ఏసిసి నాయకులు నాచు ముత్తు సందర్ రాజు పాస్టర్ మేడి మోషేక్, పౌల్ జకరయ్య యోహాన్ పలువురు పాల్గొన్నారు.



## పాఠశాలను తనిఖీ చేసిన ఎడ్యుకేషనల్ జి ఎం

**టి మీడియా, జులై22, పినపాక ప్రతినిధి:**
మణుగూరు పివి కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాలను మంగళవారం సింగరేణి ఎడ్యుకేషనల్ జీఎం మురళీధర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, స్పోర్ట్స్ రూమ్, లైబ్రరీ రూము ను పరిశీలించారు. విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలకు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సింగరేణి అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం వేణు, సీనియర్ ఉపాధ్యాయులు మస్తానయ్య, కృష్ణ బాబు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఏవో

**టీ మీడియా,జులై22,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి మండలంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ మంగళవారం తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్, రిజిస్టర్లను తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్ బోర్డును రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. నిల్వ ఉన్న ఎరువులను స్టాక్ బోర్డు లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ స్టాకు బోర్డు కనిపించే విధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఎరువుల లైసెన్సులలో ఎరువుల కంపెనీల ఓ ఫామ్ లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఎరువుల స్టాకు పివోఎస్ మిషిన్ల కు, స్టాక్ బుక్ లకు సరిపడా ఉండాలని లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యూరియా సరిపడా ఉందని ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసిన,ఎరువులు కొరత కావాలని ఎవరైనా సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏఓ వెంట ఏఈవోలు మహేష్, నరేష్ ఉన్నారు.

## పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ



**టీ మీడియా,జులై22, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి మండలంలో మధ్యాహ్నభోజనం వంటలకు వంట పాత్రలు ను ప్రభుత్వం అందజేసింది. వీటిని మంగళవారం ఎంఈవో దుగ్గిరాల జయరాజు అయా పాఠశాలల హెచ్ఎం లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలం లో 74 పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండుతున్న పాఠశాలలకు గాను 49 పాఠశాలలకు వంట పాత్రలు వచ్చాయన్నారు. మధ్యాహ్నభోజనం వండే ఏజన్సీలు పాత్రలు సరిగా లేక ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం స్పందించి పాత్రలను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు, ఎంఐఎస్, సిసిఓ, స్ట్రాంగ్ టీచర్లు పాల్గొన్నారు.



## మాట ఇచ్చి నిలుపుకున్నాం

### -కాంగ్రెస్ తోనే పేదోళ్ల కలలు సహకారం

**టీ మీడియా,జులై22, సింగరేణి (కారేపల్లి):**
ఆపదలో ఉన్నబాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాట ఇచ్చి నిలుపు కున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీర ప్రతాప్ (టోనీ) అన్నారు. మంగళవారం కారేపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ని చేపట్టారు. కారేపల్లి బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు మూడేళ్ల కిందట కిడ్నీలు ఫెయిల్ కావటంతో మంచానికే పరిమితమై దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ఇద్దరు ఆడపిల్లలు చదువులు కొనసాగించలేక, ఉండటానికి ఇల్లు లేకుండా ఉన్నాడు. కూలి నాలీ చేసుకుంటేనే పూటగడిచే దీనస్థితిలో మెరుగైన వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం వేధనకి గురైంది. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థికంగా సాయం అందించారు. ఇదే క్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి హక్కు పత్రాన్ని రాఘవులు భార్య రమాదేవి కి అందజేశారు. ఇచ్చిన మాట నిలుపుకున్న మేదరి టోనీ ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ తాజుద్దీన్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**టి మీడియా, జూలై 22, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986- 87 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం 42,500 రూపాయల విలువగల కంప్యూటర్, ప్రింటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ రావు కు అందజేశారు . ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే తలంపుతో కంప్యూటర్ అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, మీరు కూడా ఉన్నత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పిల్లల చదువుల కొరకై అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంపన మధు, కుందూరు శ్రీనివాస రెడ్డి , మిట్టకంటి వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబిలినేని మురళీకృష్ణ, ఎంపల్ల సిద్ధారెడ్డి, అమరపురి శారద, చావా రమాకుమారి, తాళ్లూరి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది వీధుల రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, మున్నాలాల్, మంగయ్య, మూర్తి, జ్యోతి, కిరణ్ పాల్గొన్నారు.



## ఆర్డీఓ సమీక్షాసమావేశం

**టి మీడియా, జూలై 22,సత్తుపల్లి:**
సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆర్డీఓ ఆద్వర్యంలో అధికారుల సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నూతన రేషన్ కార్డ్స్ , భూ భారతి చట్టం కింద నిర్వహించిన గ్రామ సభలలో ప్రజలు నుండి అందిన పిర్యాదుల గురించి ఆర్డీఓ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మట్లాడరు. భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తు ల వివరాలు,ఆ దరఖాస్తుల్లో ఎన్ని సమస్యలు పరిస్కారం జరిగాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలాల ఎంఆర్ఓలు, డిటిఓలు, ఆర్.ఐ.లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## ఎస్టి కమిషన్ సభ్యులులిసిన సీతారాం నాయక్

**టీ మీడియా, జులై 22 ,పాలేరు ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండలం పడమటి తండా గ్రామ రైతులకు గత సంవత్సరం తుఫాను వల్ల జరిగిన నష్టం గురించి భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోతు సీతారాం నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి తుఫానులో కరెంట్ మోటర్, మరియు పైపులు వరద నీటి ప్రహహములో కొట్టుకుపోయినవి. మేము ఇప్పుడున్న ప్రభుత్వానికి మరియు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గత సంవత్సరం నుండి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ రైతులువ్యవసాయ మీద ఆధారపడి ఉన్నారని ఐ టి డి ఏ భద్రాచలం నుండి కరెంటు మోటర్లు పైపులు ఇప్పించి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరినారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఆఫీసులో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని మరియు ఐటీడీఏ ద్వారా గిరిజన ఆదివాసులకు సబ్సిడీలు లోన్స్ మంజూరు చేయాలని కోరారు.



## పనిముట్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టి మీడియా, జూలై 22,దుమ్ముగూడెం:**మంగళవారం రోజు దుమ్ముగూడెం మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో ఉన్న 37పంచాయతీల లబ్దిదారులకు ఉపాధి హామీ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ హాజరయ్యారు. మండల అధికారుల సమన్వయంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పనిముట్లను అందజేశారు.ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్ల మండల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో 37 పంచాయతీల సెక్రెటరీలు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ నోటీస్‌లకు బయపడను

**-భట్టి విక్రమార్క కౌంటర్**

**టి మీడియా, జూలై 22,హైదరాబాద్:** బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ) ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క.హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు మల్లు భట్టి విక్రమార్క.గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోం శాఖలో చర్చలో ఉందని తెలిపారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా తాము మద్దతు కూడపెడుతున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి సభ్యులను కలిసి మద్దతు అడగబోతున్నామని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క.లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడించారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## బంద్ ను విజయవంతం చేయండి

**-పిడి ఎస్ యు నేత రాకేష్ పిలుపు**



**టీ మీడియా ,జులై 22 ,పాలేరు ప్రతినిధి:**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ సందర్భంగా పి డి ఎస్ యు పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి ఇంతవరకు తీసుకురాకపోవడనీ నిరసిస్తూ రేపు జరగబోయే బందును విజయవంతం చేయాలి రాష్ట్రంలో విద్యాశాఖమంత్రి లేకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ కనపరుస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, అధిక నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు జరగబోయే బంద్ ను మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

**టీ మీడియా ,జులై 22 , అశ్వారావుపేట**
తెలంగాణా కవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పుల్లయ్య, దుర్గయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన జరిగిన జయంతోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ "జన్మ జన్మల బూజు నిజాం అంటూ" నాటి నిజాం పాలనపై ఎక్కుపెట్టిన అస్త్రంలా విమర్శలు గుప్పిస్తూనే "నా తెలంగాణా కోటి రతనాల వీణ అంటూ తెలంగాణా" కలను సాకారం చేయాలని కోరుతూ నిద్రాణమై ఉన్న తెలంగాణా సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప కవి అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా జీవిస్తున్న కాలంలో కలిగిన కష్టాల తిమిరంతో సమరం చేసి అగ్ని ధారలు కురిపించిన కవి దాశరథి అని, తాత్విక చింతనకు ఆయన రాసిన గాలిబ్ గీతాలు అద్దం పడతాయని, సర్వమానవ సౌభ్రాతృత్వం ఆయన కవిత్వ సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మణుగూరు -** గంజాయి, సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం భగత్ సింగ్ నగర్‌లో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా 42 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, 25 వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం ద్విచక్ర వాహనాల డాక్యుమెంట్లను పరిశీలించారు. డీఎస్పీ రవీంద్ర రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐ పి నాగబాబు అశోక్ రెడ్డి ఏడూళ్ల బయ్యారం ఎస్ ఐ నరేష్ అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్, మణుగూరు ఎస్ఐ రంజిత్, మహిళా ఎస్ఐ మనిషా, సిబ్బందిబి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ గారు వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి

- **లబ్దిదారులకు పథకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం**

**నవతెలంగా-ఇల్లందు**
అనేక రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేస్తోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. జీకే ఏరియాలోని సిఆర్ క్లబ్బులో మంగళవారం లబ్దిదారులకు పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్టం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. గత పదేళ్ళు ఇవ్వని రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ పండుగలా జరుపుకుంటున్నామన్నారు. పేదింటి ఆడ బిడ్డల పెళ్ళిలు ఆర్థికంగా భారం కాకూడదని వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు కళ్యాణ లక్ష్మి, ఇంకా అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పదేళ్ళ కాలంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన వల్ల రేషన్ కార్డులు పొందలేదన్నారు. అర్హులైన పేదలందరికీ అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్రావు, మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మెన్ బోడా మంగీలాల్, మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటయ్య, కిన్నెర నర్సయ్య, పూనెం సురేందర్, తాటి బిక్షం, అరెం కిరణ్, ఎట్టి హరిక్రిష్ణ, దండుగుల ఆనంద్, ఈసం లక్ష్మణ్, తాటి పద్మ, మోకాళ్ళ వెంకటమ్మ, పాయం స్వాతి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

